తెలుగు
# జనశక్తి
TELUGU JANA SAKTHI
RNI NO: TEL TEL/2024/89275

| కామారెడ్డి Kamareddy | సంపుటి: 02 Volume: 02 | సంచిక: 338 Issue: 338 | మంగళవారం, 23 డిసెంబర్ 2025 Tuesday,23 December 2025 | పేజీలు : 8 Page's: 8 | వెల: 4/- Rs: 4/- | www. telugujanashakthi. org |
|---|---|---|---|---|---|---|

విలేఖరులు కావలెను.
తెలుగు జనశక్తి
సామాజిక స్పృహతో, అవినీతి అక్రమాలను వెలికితీసే ధైర్యం,
ప్రజాసమస్యలను నిర్భయంగా రాసే వారికి
తెలుగుజనశక్తి దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజక వర్గాల వారిగా ఆర్సి ఇన్‌చార్జిలు,
మండలాల వారిగా రిపోర్టర్‌లు కావలెను.
సెల్: 6302660543

## కృష్ణా, గోదావరి జలాలపై
# సమగ్ర చర్చ

**29 నుంచి అసెంబ్లీ!** | **ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు?**

**3 కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ.. మహానగర విస్తరణపై ఆర్డినెన్స్?**

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



**హైదరాబాద్, డిసెంబర్ 22(తెలుగు జనశక్తి):** కృష్ణా, గోదావరి జలాలపై చర్చించేం దుకు ఈ నెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులపై చేసిన వ్యయం ఇలా అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. సోమవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంట ర్‌లో మంత్రులందరితో ముఖ్యమంత్రి సమావేశమ య్యారు. మొదట పంచాయతీ ఎన్నికల్లో ఉత్తమ ఫలి తాలు సాధించారంటూ మంత్రులను సీఎం అభినం దించారు. ఫలితాల గురించి చర్చించిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులు, కృష్ణా గోదావరి బేసిన్లలో



పరిస్థితి, తాజాగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడిన అంశాలపై వివరంగా చర్చించినట్లు తెలిసింది. వచ్చే ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని.. ఓటర్ల జాబితాలో సవరణల అనంతరం తుది నిర్ణయం తీసుకోవాలని అనుకున్నట్లు సమాచారం.

### 70-80 డివిజన్లతో..

గ్రేటర్ హైదరాబాద్ విస్తరణ, డివిజన్ల పెంపు, వాటిపై వస్తున్న ఫిర్యాదులపైనా మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారని పార్టీ వర్గాలు చెప్పాయి. విస్తరణ పూర్తయిన తరవాత మొత్తం నగరాన్ని మూడు నగరపాలక సంస్థలుగా విభజిస్తే ఎలా ఉంటుందని ఆరాతీసినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న జీహెచ్ఎంసీ పరిధిని అలాగే ఉంచి, కొత్తగా ఏర్పడిన డివిజన్లతో మరో రెండు నగరపాలక సంస్థలు ఏర్పడవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సైబరాబాద్ పేరుతో వీటిలో ఒకటి ఉండవచ్చని తెలుస్తోంది. కొత్తగా 70-80 »మిగతా 2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు



- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 22(తెలుగు జనశక్తి):** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడి యాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లా డారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహ రిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీ లకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూ రితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపో యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవ మంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ »మిగతా 2లో

## 579 కిడ్నాప్‌లు
## 73 హత్యలు


రాచకొండ సీపీ సుధీర్ బాబు

## రాచకొండ పరిధిలో
# పెరిగిన నేరాలు

### వార్షిక నేర గణాంకాలు..

| | |
|---|---|
| 579 కిడ్నాప్‌లు | 1224 పోక్సో కేసులు |
| 03 దోపిడి కేసులు | 67 దొంగతనాల కేసులు |
| 589 ఇళ్లలో చోరీలు | |
| 876 వాహనాల చోరీలు | 1,161 సాధారణ చోరీలు |
| 73 హత్యలు | 1,161 సాధారణ చోరీలు |
| 330 అత్యాచారాలు | |
| వరకట్నం మరణాలు 12 | 782 గృహ హింస కేసులు |

హైదరాబాద్: రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి. "కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను (78 శాతం) పరిష్కరించాం. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశాం. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి.. రూ.20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందు లో తెలంగాణకు చెందినవారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీ యుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధి ,లో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్‌బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరే ట్‌గా రాచకొండను తీర్చిదిద్దాం" అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.

## రాయదుర్గం
## కో లివింగ్ హాస్టల్‌లో
# డ్రగ్స్ దందా

**హైదరాబాద్:** రాయదుర్గం పరిధిలోని కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా మరోసారి వెలుగు చూసింది. స్థానిక అంజయ్య నగర్ లోని కో లివ్ గెర్నట్ పీజీలో డ్రగ్స్ దందా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న



ఇద్దరు నిందితులు, డ్రగ్స్‌ను వినియోగిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 12 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల ఓజీ కుష్, 6 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సరఫ రాదారులను ఏపీకి చెందిన డ్రగ్ పెడ్లర్లు వంశీ దిలీప్, బాల ప్రకాశ్‌గా, వినియోగదారులను హైదరాబాద్‌కు చెందిన మణికంఠ, రోహిత్, తరుణ్‌గా గుర్తించారు. వారికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించిన ఎస్‌వోటీ పోలీసులు.. నిందితులను రాయదుర్గం పోలీసులకు అప్పగించారు.



## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజ నను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకో ర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మా సనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్య ను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబు తున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యం తరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది బుధవా రమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై కెసిఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- కెసిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్:** తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్ఠను పెంచిందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిం చారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నా యని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ »మిగతా 2లో

చెత్త కుప్పలో పిల్లాడికి దొరికిన 'బొమ్మ'.. అది చూసి
## అధికారులు షాక్..!



చెత్తకుప్పలో దొరికిన కొత్తతరహా బొమ్మ తీసుకొని ఓ పిల్లాడు సరదాగా ఆడుకుంటున్నాడు. కానీ ఆ వస్తువును చూసి పోలీసులు షాక్ అయ్యారు. అది కూడా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కార్యాలయం పక్కన దొరికిందని తెలిసి అప్రమత్తమయ్యారు. ఆ దగ్గర్లోనే పోలీసు విభాగానికి చెందిన సెక్యూరిటీ ఆఫీస్ కూడా ఉంది. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన కలకలం సృష్టిస్తోంది. ఇంతకీ ఏం »మిగతా 2లో

## ఆస్తి పన్ను చెల్లింపుపై జీహెచ్ఎంసీ కీలక ప్రకటన




హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొండి బకాయిలున్న ఆస్తి పన్నుల చెల్లింపుదా రులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీ ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లిం పులో వడ్డీ రాయితీ ప్రకటిస్తూ ప్రవేశపెట్టిన వన్ టైమ్ స్కీమ్‌ను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు సంబంధించి ఓటీఎస్ కింద మొండి బకాయిలన్నీ ఒకేసారి చెల్లిస్తే వడ్డీపై 90 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులను అమలు చేయాలని ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. రివ్యూ కమిటీలో ఉన్నవారిని
# మరోసారి విచారించిన సిట్



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.రివ్యూ కమి టీలో ఉన్న వారిని సిట్ మరో సారి విచారించింది. ప్రభాక ర్‌రావు ఫోన్ ట్యాపింగ్ చేసిన సమయంలో రివ్యూ కమిటీలో ఉన్న జీఏడీ సెక్రెటరీ, సీఎస్, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను మరోసారి ప్రశ్నించి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. మాజీ ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ అధి కారి నవీన్ చంద్‌కు సైతం నోటీసులు ఇచ్చి సిట్ విచారించింది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్ ఎదుట ప్రభాక ర్‌రావును ఉంచి వివరా లడిగింది. రెండోసారి నవీ న్ వద్దకు వెళ్లి ఆయన స్టేట్ మెంట్ రికార్డు చేసింది. మాజీ ఐఏఎస్ అధి కారి, అప్పటి సీఎస్ సోమేశ్ కుమార్ స్టేట్ మెంట్ కూడా మరోసారి రికార్డు చేసిన సిట్.. ఈ కేసులో అనుబంధ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తోంది.

# సుక్మాలో నక్సల్స్ స్థావరం ధ్వంసం

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు నక్సల్స్ స్థావరాన్ని ధ్వంసం చేశాయి. సీఆర్పీఎఫ్ 150 బెటాలియన్ నేతృత్వంలో సుక్మా అడవుల్లో ఆపరేషన్ చేపడుతున్న సందర్భంలో మావోయిస్టుల స్థావరాన్ని గుర్తించాయి. స్వాధీనం చేసుకున్న వస్తువులలో వైద్య పరీక్షా సాధనాలు, కంటి పరీక్ష యంత్రం, ఐఓఎల్ మాస్టర్ ఆప్టో మీటర్, కంటి పరీక్ష లెన్స్ కిట్ ఉన్నాయి. టిన్ ప్లేట్లు, ఐఈడీ తయారీ సామగ్రి, తుపాకులు, ఇనుము కటింగ్ యంత్రం, ఫోల్డబుల్ అల్యూమినియం వంటి ఇతర వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు.



## సీనియర్ ఐపీఎస్ అధికారులకు అడిషనల్ డీజీలుగా పదోన్నతి



ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2001 బ్యాచ్‌కు చెందిన అకున్ సభర్వాల్, సుధీర్ బాబుకు పదోన్నతి కల్పించింది. ఇద్దరికి అదనపు డీజీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది: ఢిల్లీకి పయనమైన ద్రౌపది ముర్ము

## హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, ముఖ్యమంత్రి మరియు ప్రముఖులు







మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలుగు జనశక్తి డిసెంబర్ 22

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిని ముగించుకుని సోమవారం హైదరాబాద్ నుండి ఢిల్లీకి తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ నెల 17న శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ చేరుకున్న ఆమె, ఐదు రోజుల పాటు వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. నేడు హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో రాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఈ క్రింది ప్రముఖులు పాల్గొన్నారు:

గౌరవ తెలంగాణ గవర్నర్: జిష్ణు దేవ్ వర్మ

రాష్ట్ర ముఖ్యమంత్రి: ఎనుముల రేవంత్ రెడ్డి

కేంద్ర మంత్రి: జి. కిషన్ రెడ్డి

రాష్ట్ర మంత్రి: సీతక్క (పంచాయతీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ)

ఉన్నతాధికారులు: ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు (ఐఏఎస్), మహేష్ భగవత్ (ఐపీఎస్), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి (ఐఏఎస్). వీడ్కోలు అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. అంతకుముందు విమానాశ్రయం వద్ద పోలీస్ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం మరియు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# కృష్ణా, గోదావరి జలాలపై సమగ్ర చర్చ

»మొదటి పేజీ తరువాయి

డివిజన్లతో ఒక్కో నగరపాలక సంస్థను ఏర్పాటుచేసి.. ఆ తరవాత వందకు పెంచాలనే ప్రతిపాదనలపైనా మాట్లాడినట్లు సమాచారం. నగర విస్తరణపై ఆర్డినెన్స్ జారీచేయాలని సమావేశం నిర్ణయించినట్లు తెలుస్తోంది. నగర విస్తరణతో మౌలిక సదుపాయాలు పెరుగుతాయని, అభివృద్ధి పనులు పుంజుకుంటాయని మంత్రులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఏయే అసెంబ్లీ నియోజకవర్గాల్లోకి ఎన్ని డివిజన్లు వస్తాయి, నగర విస్తరణ తర్వాత రాజకీయంగా వచ్చే మార్పులపైనా చర్చించారని సమాచారం.

**సర్పంచులతో భారీ సభ**

ఫలితాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిచిన స్థానాలు, సర్పంచుల విద్యార్హతలు.. ఇలా అనేక అంశాలు చర్చించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. గెలిచిన సర్పంచులందరినీ ఉమ్మడి జిల్లాల ప్రాతిప దికన విభజించి మూడు బృందాలుగా శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించినట్లు సమాచారం. సర్పంచులతో హైదరాబాద్‌లో సంక్రాంతి నాటికి భారీ సభ ఏర్పాటుచేయాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. పంచాయతీల వారీగా పోటీచేసిన, గెలిచిన, ఓడిన పార్టీల మద్దతుదారులకు వచ్చిన ఓట్ల వివరాలను మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారీగా తయారు చేసి విశ్లేషించాలనుకొన్నట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల్లో 'నీళ్లు- నిజాలు' అనే అంశంపై నదీ జలాల్లో వాటాసాధనలో భారాస చేసిన పనుల గురించి గట్టిగా వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నీటి వాటాలు, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా ఆ రాష్ట్రం చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను చర్చకు పెట్టనున్నారని సమాచారం. 2023లో భారాస అధికారంలో ఉన్నప్పుడే పాలమూరు-రంగారెడ్డి 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' (డీపీఆర్) కేంద్రం నుంచి వెనక్కు వచ్చిందని సీఎం చెప్పినట్లు తెలిసింది. ఎన్జీటీ కేసుపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగినపుడు తాగునీటి ప్రాజెక్టుగా నే చేపడ తామని అప్పటి ప్రభుత్వం చెప్పగా.. 7.25 టీఎంసీలకే పనులు చేయాలని కోర్టు ఆదేశించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 90 టీఎంసీలతో పూర్తి స్థాయిలో పాలమూరును చేపట్టేందుకు చర్యలు తీసుకొంటుంటే ప్రజలను తప్పుదారి పట్టించేలా కేసీఆర్ మాట్లాడారని, దీనిపై అసెంబ్లీ వేదికగా చర్చించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, మంత్రులందరూ అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో 29వ తేదీ నుంచి సమావే శాలు పెట్టి కృష్ణా, గోదావరి బేసిన్ల గురించి సమగ్రంగా చర్చించాలని నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. 29న అసెంబ్లీ ప్రారంభమైన తరవాత మూడు రోజుల విరామం ప్రకటించి తిరిగి జనవరి 2 నుంచి సమావేశాలను కొనసాగించాలని చర్చించినట్లు తెలుస్తోంది.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

»మొదటి పేజీ తరువాయి



వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడని య్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

»మొదటి పేజీ తరువాయి

ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షం గా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్‌లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చే శామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తు న్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐలను ఏటీసీలుగా మార్చా మని మంత్రి తెలిపారు. ఎంఎస్‌ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులులేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# చెత్త కుప్పలో పిల్లాడికి దొరికిన 'బొమ్మ'.. అది చూసి అధికారుల షాక్!

»మొదటి పేజీ తరువాయి

జరిగిందంటే..? జమ్ములోని సిద్రా ప్రాంతంలో జాతీయ దర్యాప్తు సంస్థ కార్యాలయం పక్కన చెత్త కుప్పలో అసాల్ట్, స్నైపర్ రైఫిళ్లలో వాడే టెలిస్కోప్ ఒక పిల్లాడికి దొరికింది. అది ఒక బొమ్మగా భావించి అతడు ఆడుకుంటున్నాడు. అయితే ఆ విషయం పోలీసుల దృష్టికి చేరడం తో.. ఆ అనుమానాస్పద వస్తువును స్వాధీనం చేసుకున్నారు. అది చైనాలో తయారైందని గుర్తించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమ య్యారు. పోలీసులు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. అలాగే జమ్ము ప్రాంతంతో పాటు ప్రభుత్వ, సైనిక కార్యాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాం దోళనకు లోనుకావొద్దని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి 24 ఏళ్ల వ్యక్తిని అదుపు లోకి తీసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై ఎన్ఐఏ ఛార్జిషీ ట్ దాఖలు చేసిన నేపథ్యంలోనే ఈ ఘటన వెలుగుచూసింది. ఈ సంస్థే ఇటీవల దిల్లీలో చోటుచేసుకున్న కారు బాంబు పేలుడుపై దర్యాప్తు చేస్తోంది.

# మెట్టుమర్రి, గడ్డమీది తండాల పంచాయితీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం





**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం:(తెలుగు జనశక్తి) డిసెంబర్ 22.** సిరికొండ మండలం మెట్టుమర్రి మరియు గడ్డమీది తండాల నూతన పంచాయతీల నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇరు పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించి ప్రమాణ స్వీకారం నిర్వహించినరు. ఇరువురు సర్పంచ్‌లు కేతవత్ తిరుపతి, కేతవత్ రాంసింగ్ ఉపసర్పంచ్‌లు గోప్య, రవి మాట్లాడుతూ మన గ్రామలను అభివృద్ధితో ఆదర్శ గ్రామలుగా తీర్చుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ దళిత ముద్దుబిడ్డ బంగారి శంకర్ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం





కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తెలుగు జనశక్తి డిసెంబర్ 22. గాంధారి మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం నాడు సర్పంచ్ గా దళిత ముద్దుబిడ్డ బంగారి శంకర్ ఉప సర్పంచ్ కాయితి సౌందర్య వార్డు సభ్యులుగా బంగారి రఘు, ఉప్పల్వాయి నవీన్ ఉప్పల్ వై రాజు ఆవు నూరి జ్యోతి కళ్లెం సుశాంత్ లను అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం సర్పంచ్ గారు మాట్లాడుతూ నేను మా పాలకవర్గం అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి దశలో నడపడానికి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అధికారులు అందరితో కలిసి పని చేస్తాం అని అన్నారు గ్రామానికి రావాల్సిన నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ నా మీద విశ్వాసంతో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ నాయకుడిలా కాకుండా సేవకుడిగా పని చేస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు అందరూ పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఒక పండగ వాతావరణంలా జరుపుకోవడం జరిగిందన్నారు

# విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

హైదరాబాద్,డిసెంబరు 22(ఆర్ఎన్ఎ):విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ది చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

# మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం ఘనంగా ఏర్పాటు





**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (తెలుగు జనశక్తి) డిసెంబర్ 22:** సిరికొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పాటుకు ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ద్వేయంగా పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడనికి గ్రామాల్లలో ఎటువంటి సమస్యలు ఎదురైన ఈ పంచాయితీ పాలకవర్గం గ్రామప్రజలకి అందుబాటులో ఉంటూ గ్రామల అభివృద్ధిలో ముందుంటారని హామీ తెలిపారు. మండల రెవెన్యూ అధికారి రవీందర్ రావు, మండల పరిషత్ అధికారి కేఆర్ మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా పతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించరు.

# చెర్లపల్లి ఐఓసిఎల్ టెర్మినల్‌లో భారీ 'మాక్ డ్రిల్'

## పారిశ్రామిక ప్రమాదాల నివారణపై అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో విన్యాసాలు ఎన్.డి.ఆర్.ఎఫ్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహణ







మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలుగు జనశక్తి డిసెంబర్ 22

జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ మార్గనిర్దేశకత్వంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం చెర్లపల్లిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్మార్ట్ టెర్మినల్‌లో పారిశ్రామిక ప్రమాదాల నివారణపై భారీ 'మాక్ డ్రిల్' నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పాల్గొని ప్రమాద సమయాల్లో స్పందించే తీరును ప్రదర్శించాయి.

**ప్రమాద నివారణా చర్యల ప్రదర్శన:**

ఒక ట్యాంక్ నుండి మరొక ట్యాంకుకు ఆయిల్ పంపింగ్ చేసే సమయంలో, ఆయిల్ ఓవర్ ఫ్లో అయి అగ్నిప్రమాదం సంభవిస్తే చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై ఈ మాక్ డ్రిల్ కేంద్రీకరించబడింది. ప్రమాద తీవ్రతను తగ్గించడం, ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారించడం మరియు అత్యవసర జాగ్రత్తల గురించి ప్రత్యక్షంగా వివరించారు.

**పాల్గొన్న విభాగాలు:**

ఈ విన్యాసాల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ , ఆర్.డి.ఎఫ్ , వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ట్రాఫిక్, సివిల్ సప్లైస్, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి , జీహెచ్ఎంసీ మరియు లాజిస్టిక్స్ విభాగాలు పాల్గొన్నాయి.

**మీడియా పాయింట్ ఏర్పాటు:**

సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేశారు. ప్రమాద సమయాల్లో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడం, వదంతులను అరికట్టడం మరియు ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా పాత్రపై అవగాహన కల్పించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించడం ద్వారానే పెను ప్రమాదాలను నివారించవచ్చని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

# సాతేల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ చిన్న గోని రాధా నాగరాజు



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి )డిసెంబర్ 22: ఎల్లారెడ్డి మండలం సాతేల్లి గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి చిన్న గోని రాధ నాగరాజు , ఉప సర్పంచిగా భాను ప్రసాద్ ,వార్డు సభ్యులగా నీరుడి దుర్గవ్వ, నీరుడి శైలజ,పసుపుల గోల అనంతరావు, ముల్కి రవి, బెస్త రమేష్,మంగలి రజిత, జంగిటి రవి ల ను సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ చిన్న గోని రాధా నాగరాజు మాట్లాడుతూ నాయకురాలుగా కాకుండా సేవకురాలు గా గ్రామానికి సేవా చేస్తా అన్నారు.తన మీద నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది కావున నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే పార్టీలు తర్వాత అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి చిన్న గోని రాధ నాగరాజు అన్నారు.కావున గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. అదేవిధంగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజునే 94,500 రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ముగ్గురు బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు.

# గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా..

## సర్పంచి బండమీది రాజు



హత్నూర ( నర్సాపూర్) తెలుగు జనశక్తి) డిసెంబర్22: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవింద్ రాజ్ పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచిగా బండమీది రాజు,ఉప సర్పంచి గా కృష్ణా గౌడ్ ను,అదేవిధంగా ఎనిమిది వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచి బండమీది రాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామ న్నారు. ఈ సారి సర్పంచి గా గెలిపించి నాపై ఇంకా బాధ్యత పెంచారన్నారు.ఇదే స్పూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ , వీధి దీపాలు సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి చేస్తా అన్నారు.


# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ఎస్సై బొజ్జ మహేష్




కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి ) డిసెంబర్ 22: క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ తల్లి జ్ఞాపకార్థంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ హాజీపూర్ తాండ నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడారు. క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమే అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్నారు. ప్రతీ ఒక్కరూ స్నేహ బావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. సంతోష్ నాయక్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నరు. అనంతరం చివరి మ్యాచ్ లో హాజీపూర్ తాండ, కట్టాకింది తాండ మ్యాచ్ హోరహోరీగా సాగింది. ఈ మ్యాచ్ లో హాజీపూర్ తాండ విన్నర్ గా నిలవగా, రన్నర్ గా కట్టాకింది తాండ నిలిచింది. గెలుపొందిన జట్లకు ట్రోఫీ తో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ తాండ, అడవిలింగల్, లక్ష్మాపూర్, కొక్కొండ, తిమ్మాపూర్ సర్పంచులు రతన్, సంతోష్ కుమార్, నాయక మంజుల సాయిలు, సోని ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేష్, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సంఘం అధ్యక్షులు భాస్కర్, సర్దార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కొర్పోల్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి )డిసెంబర్ 22: లింగంపేట మండలం కొర్పోల్ గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి గా కమ్మరి ఏగొండ ఉప సర్పంచిగా సాయిలు,ఆయా వార్డులకు సంబంధిం,వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ కమ్మరి ఏగొండ మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా గ్రామానికి సేవా చేస్తా అన్నారు.తన మీద నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది కావున నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే పార్టీలు తర్వాత అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి కమ్మరి ఏగొండ అన్నారు.కావున గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.



# జర్నలిస్టుల సొంతింటి కల సాకారానికి కృషి

**టీయూడబ్ల్యూజే నాయకులు**

**చందానగర్‌లో ఘనంగా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం**

శేరిలింగంపల్లి తెలుగు జనశక్తి డిసెంబరు 22: దశాబ్దాలుగా శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కల సకారం దిశగా అడు గులు పడుతున్నాయని టియుడబ్ల్యూజే నాయకులు తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షు డు ఉప్పరి శేఖర్ సగర, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సగరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అండదండలతో శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో చందానగర్‌లో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ఒక ఎకరా స్థలాన్ని కేటాయించి ందని అన్నారు. సదరు స్థలంలో జర్నలిస్టులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టియుడబ్ల్యూజే, ప్రెస్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా ఈ స్థలం పక్కనే ఉన్న మరో ఎకరా స్థలం మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుంద న్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వ ర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన ఘనత తమదని.. ఎక్కడా లేని విధంగా అక్రిడేషన్ కార్డులను పెంచి వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కాలపరిమితి ముగిసి 20 నెలలు గడుస్తున్నా రెన్యువల్ చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 'జీరో వాటర్ బిల్' పథకం అమలు చేయాలి

**హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి కార్యాలయంలో బీజేపీ వినతి**

**పాత బకాయిలు రద్దు చేయాలని నాగరాజ్ యాదవ్ డిమాండ్**







మేడ్చల్ జిల్లా నాగారం సర్కిల్ తెలుగు జనశక్తి డిసెంబర్ 22 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో సోమవారం హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అధికారులను కలిసి స్థానిక సమస్యలపై విన్నవించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం అమలవుతున్న 'జీరో వాటర్ బిల్' పథకాన్ని తక్షణమే నాగారం మున్సిపాలిటీకి కూడా వర్తింపజేయాలి. నిరుపేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా, పెండింగ్‌లో ఉన్న పాత నీటి బిల్లులన్నింటినీ తక్షణమే మాఫీ చేయాలి. నీటి సరఫరాలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని అందించాలి. ఈ సందర్భంగా నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రేటర్ పరిధిలోని పక్కనే ఉన్న కాలనీలకు ఒక నిబంధన, నాగారం మున్సిపాలిటీకి మరో నిబంధన ఉండటం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి సామాన్యులకు ఊరట కలిగించే వరకు బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం ఘనంగా ఏర్పాటు

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (తెలుగు జనశక్తి)డిసెంబర్ 22. సిరికొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పాటుకు ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడనికి గ్రామాల్లలో ఎటువంటి సమస్యలు ఎదురైన ఈ పంచాయితీ పాలకవర్గం గ్రామప్రజలకి అందుబాటులో ఉంటూ గ్రామల అభివృద్ధిలో ముందుంటారని హామీ తెలిపారు. మండల రెవెన్యూ అధికారి రవీందర్ రావు, మండల పరిషత్ అధికారి కేఆర్ మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా పతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించరు.

# నూతన సర్పంచ్ రేణుక సంజీవ్ యాదవ్ గారిని సన్మానించిన డాక్టర్ సాయికుమార్



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తెలుగు జనశక్తి డిసెంబర్ 22. గాంధారి గ్రామంలో ఈరోజు రెండవసారి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి గ్రామ సర్పంచిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసినటు వంటి మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ గారిని ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా స్థానిక గ్రామపం చాయతీ కార్యాలయంలో తన అభిమానాన్ని మరోసారి గాంధారి గ్రామ ప్రజల అందరి సమక్షంలో సర్పంచ్ రేణుక సంజీవ్ యాదవ్ గారిని ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్ గారిని వార్డు సభ్యులందరినీ శాలువా పూలమాల స్వీట్లు తినిపించి తన యొక్క అభినందనలు తెలియజేసిన మన గ్రామీణ వైద్యుడు బంగర్వాడి సాయి కుమార్ తాజా సర్పంచ్ గా ఎన్నికైనటువంటి రేణుక సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని వాట్సాప్ యూట్యూబ్ ఇంస్టాగ్రామ్ సోషల్ మీడియాలో పంచుతూ తన యొక్క అభిమానాన్ని ఆనందాన్ని తెలియజేస్తున్నారు మన గ్రామీణ వైద్యుడు బంగారువాడి సాయికుమార్.

# బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండను ఖండిస్తూ ఉప్పల్‌లో నిరసన ప్రదర్శన

ఉప్పల్ తెలుగు జనశక్తి డిసెంబర్ 22: బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానుష హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తూ అఖిల భారతీయ విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు రేపు అనగా 23 డిసెంబర్ 2025, మంగళవారం నాడు ఉప్పల్ జిల్లా విశ్వహిందూ పరిషత్‌బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం ఉప్పల్ రింగు రోడ్డు వద్ద ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలను వెంటనే నిలిపివేయాలని అంతర్జాతీయ సమాజం స్పందించాలంటూ ఈ కార్యక్రమం ద్వారా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నిరసనలో హిందూ సమాజానికి చెందిన ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా అధ్యక్షులు ముక్తా రమేష్ నాయుడు (9440730468), బజరంగ్ దళ్ ఉప్పల్ జిల్లా సంయోజక్ ఆంగోత్ సునీల్ నాయక్ (9493436867) వివరించారు.


# నూతన గ్రామ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి ) డిసెంబర్ 22:
ఎల్లారెడ్డి మండలం మౌలాన్ ఖేడ్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ పుట్ల చంద్రశేఖర్ ఉప సర్పంచ్ గా కుసులకంటి పరువయ్య వార్డ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఒకటవ వార్డ్ మెంబర్‌గా బెల్లం గంగమణి రెండవ వార్డ్ మెంబర్‌గా గుట్ట మీది పోచయ్య మూడవ వార్డ్ మెంబర్‌గా మరాఠీ పోచయ్య, ఐదవవాడుమెంబర్‌గా పళ్ళ సంగమని, ఆరవ వార్డ్ మెంబర్‌గా కుసులకంటి సాయిలు, అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ పుట్ల చంద్రశేఖర్ గ్రామ ఉప సర్పంచ్‌గాలి నియమితులై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నిబద్ధతతో పనిచేస్తారని తెలిపారు, మౌలాన్ ఖేడ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇందుకు గాను స్థానిక యెమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో గ్రామ అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు తీసుకొస్తామని వారు అన్నారు.

# దౌల్తాబాద్ గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా

## దౌల్తాబాద్ సర్పంచి వావిలాల సంగీత నర్సింలు



హత్నూర (నర్సాపూర్ ) తెలుగు జనశక్తి) డిసెంబర్22:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వావిలాల సంగీత నర్సింలు ను సర్పంచిగా పటేల్ శేఖర్ గౌడ్ ను ఉప సర్పంచి గా, ఆయా వార్డులకు చెందిన వార్డు సభ్యులకు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచి వావిలాల సంగీత నర్సింలు మాట్లాడుతూ దౌల్తాబాద్ గ్రామ ప్రజలు తనమీద నమ్మకంతో తనను సర్పంచి గా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దౌల్తాబాద్ గ్రామాన్ని కుల, మత, పార్టీల కతీతంగా అందరితో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మల పల్లి కిషోర్, ఇబ్రాహీం, సాజిద్, కృష్ణ, సత్యం, వెంకటేశ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్, దుప్పట్ల పంపిణీ





కూకట్పల్లి తెలుగు జనశక్తి డిసెంబర్ 22
కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ లో సమాజంలో అవసరమైన వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం. అదే స్ఫూర్తితో గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్‌ను, అలాగే పెద్దవారికి దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు ఆనందంగా బ్యాగ్స్ స్వీకరించగా, చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పెద్దవారికి దుప్పట్లు అందజేయడం ద్వారా వారికి కొంత ఊరట కలిగినట్టయ్యింది. పిల్లల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులే మా సేవా కార్యక్రమానికి నిజమైన బహుమతిగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ స్థాపకులు గుమ్మడి రాజలింగు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. విద్య, ఆరోగ్యం,మానవ సేవ అనే మార్గంలో ముందుకు సాగుతూ, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించాలన్నదే మా సంకల్పం. చిన్న సహాయమైనా, అది ఎవరో ఒకరి జీవితంలో పెద్ద మార్పుకు దారి తీస్తుందని మేము నమ్ముతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజానికి అండగా నిలవడానికి గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.






# గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

## సర్పంచి లఖావత్ మాధవి రమేష్ నాయక్

హత్నూర (నర్సాపూర్) తెలుగు జనశక్తి) డిసెంబర్22:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం పండగ లా జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామ సర్పంచిగా లఖావత్ మాధవి రమేష్ నాయక్ ను,ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచి లఖావత్ మాధవి రమేష్ నాయక్ మాట్లాడు తూ గత పది సంవత్సరాల పరిపాలనలో కొత్త గూడెం గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేశామన్నారు. మూడవ సారి కూడా సర్పంచిగా గెలిపియ్యడంవల్ల ఇంకా బాధ్యత పెరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాల కోసం కృషి చేస్తా అన్నారు. అదేవిధంగా గ్రామంలో పెన్షన్ రాని వారికి పెన్షన్లు ఇప్పించే విధంగా చూస్తా అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకా రంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసు కొచ్చి గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేస్తా అన్నారు.

# నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా..

## కాసాల సర్పంచి కోటంల వెంకటేష్



హత్నూర (తెలుగు జనశక్తి) డిసెంబర్22:
హత్నూర మండలం కాసాల గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి గా కోటంల వెంకటేష్ ను, ఉప సర్పంచిగా గంపల కిష్టయ్య,ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచి వెంకటేష్ మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా సేవకుడిలా గ్రామానికి సేవా చేస్తా అన్నారు. తన మీద నమ్మకంతో తనను కాసాల గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది కావున నాయకులు ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే పార్టీలు తర్వాత అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి వెంకటేశ్ అన్నారు. కావున గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

# క్రిస్మస్ వేడుకలు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి






మేడ్చల్ జిల్లా నాగారం సర్కిల్ తెలుగు జనశక్తి డిసెంబర్ 22
నాగారం సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. సోమవారం జరిగిన ఈ సంబరాల్లో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. లోకరక్షకుడైన యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి మార్గాలు సమాజానికి ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభకామనలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: పంగ హరి బాబు,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,అన్నం రాజ్ సుమిత్ర సురేష్,చిన్నం రాజ్ సతీష్ గౌడ్,గణపురం కొండల్ రెడ్డి,దాసోహం నర్సింగ్ రావు,బద్రు నాయక్ మరియు క్రీస్తు సంఘం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక కాలనీ వాసులు ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామ అభివృద్ధి కొరకు భారీ నిధులు తెస్తాం - మల్కాపూర్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు





కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి ) డిసెంబర్ 22:
ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు, ఒకటవ వార్డ్ మెంబర్‌గా ఎర్ర ప్రవీణ్ గౌడ్, రెండవ వార్డ్ మెంబర్‌గా కొండ శోభ జైపాల్, నాల్గవ వార్డ్ మెంబర్‌గా కటికెల నారాయణ, ఐదవ వార్డ్ మెంబర్‌గా నసురపల్లి నర్సింలు, ఆరవ వార్డ్ మెంబర్‌గా శేరిపల్లి మీన సాయిలు, అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శేరిపల్లి మీనసాయిలు గారు మల్కాపూర్ గ్రామ ఉప సర్పంచ్‌గా నియమితులై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం లో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నిబద్ధతతో పనిచేస్తారని తెలిపారు,మల్కాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇందుకు గాను స్థానిక యెమ్మెల్యే మదన్ మోహన్ గారి చొరవతో గ్రామ అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు తీసుకొస్తామని వారు అన్నారు.

# నూతన సర్పంచ్ వార్డ్ సభ్యులని ఘనంగా సన్మానించిన యువ నాయకులు బండారు దీక్షిత్



తెలుగు జనశక్తి డిసెంబర్ 22 షాద్నగర్
నందిగామ మండలం మేకగూడ గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నిక అయినా సర్పంచ్ వార్డ్ సభ్యులు మెకగూడ గ్రామ యువ నాయకులు బండారు దీక్షిత్ ఘనంగా సత్కారించిడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకుడు బండారు దీక్షిత్ మాట్లాడుతూ 2025 నూతన పాలకవర్గం గా ఎన్నిక అయినా గ్రామ సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ వార్డ్ సభ్యులు అందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు గ్రామ పంచాయతీ అభివృద్ధి కీ ముందు అడుగు వేసి మన గ్రామ పంచాయతీ నీ ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిదిదడానికి గ్రామ ప్రజలు అందరూ పార్టీలకు అతీతంగా కృషి చేయాలి అని అందరి సహాయ సహకారాలు గ్రామానికి ఎల్లపుడు ఉండాలి అని నా వంతు గ్రామ అభివృద్ధి కీ నేను ఎపుడు అందుబాటులో ఉంటాను అని కోరుతున్నాను అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీకాంత్, సురేష్, శేఖర్, పృద్వి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన కవ్వాల్ సర్పంచ్ సక్రు నాయక్...



మంచిర్యాల జిల్లా ఖానాపూర్ ఆర్సి తెలుగు జనశక్తి డిసెంబర్ 22
జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా లాకావత్ సక్రు నాయక్ సోమవారం కవ్వాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈసి విలాస్ ఆద్వర్యంలో భాద్యతలు చేపట్టారు.ఉప సర్పంచ్ నల్ల తీగల విష్ణు ,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు.సర్పంచ్ సక్రు మాట్లాడుతూ ...గ్రామా అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు సేవ చేయడంలో కీలక పాత్ర పోషిస్తానని ఆయన అన్నారు.

# కామన్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పేరం శ్రీనివాస్!!



మంచిర్యాల జిల్లా ఖానాపూర్ ఆర్సి తెలుగు జనశక్తి డిసెంబర్ 22:
జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల ప్రమాణస్వీకారం నేడు పూర్తయ్యింది.నేడు కామన్ పల్లి నూతన సర్పంచ్ గా పేరం శ్రీనివాస్ సోమవారం భాద్యతలు స్వీకరించారు.గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎన్ఓ సతీష్ ఆధ్వర్యంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం గ్రామస్తులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యాలయంలో వార్డ్ మెంబర్లు పేరం రమ, జునుగురు గంగజల,జునుగురు సుమలత,కత్తెరపాక కావ్య,చాట్ల తిరుమల,తోకల భీమయ్య,వంగల శేఖర్ మరియు గ్రామస్థులు,యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పాలకవర్గ ప్రమాణస్వీకార మహెూత్సవం



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి ) డిసెంబర్ 22:
ఎల్లారెడ్డి మండలం అడవి లింగాల గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ మంగలి సంతోష్ ఉప సర్పంచ్ గా శివనోళ్ల సల్మాన్ రాజు వార్డ్ సభ్యులుగా కొట్టాల దత్తు, శివనోళ్ల సంతోష, ఇడిగి సునీత, వడ్ల అంజయ్య, పందిటి అనసుజా, శివానోళ్ల పోచయ్య, కుంచం లక్ష్మి ప్రమాణ స్వీకారం ప్రత్యేక అధికారి శివ నరసింహారావు ప్రమాణస్వీకారం చేయించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ మంగలి సంతోష్ గ్రామ సర్పంచ్ గా నియమితులై ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నిబద్ధతతో పనిచేస్తారని తెలిపారు, అడవి లింగాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇందుకు గాను స్థానిక యెమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో గ్రామ అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు తీసుకొస్తామని వారు అన్నారు

# ఘనంగా నూతన పాలకవర్గ ప్రమాణ శ్రీకారం


కామారెడ్డి జిల్లా లింగంపేట్ తెలుగు జనశక్తి డిసెంబర్ 22
లింగంపేట్ మండలం భవానిపేట గ్రామంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది బి ఆర్ యస్ పార్టీ బలపరిచిన ఆకుల సురేందర్ సర్పంచ్ గా ఉపసర్పంచ్ గా అస్కుల సాయిలు, వార్డ్ సభ్యులు గా, ఆర్ల బాలసాయిలు, చాకలి పద్మ, ముకుంద్ గారి కశావ్వ,కత్తూరి ధనరాజ్, బీరకాయల బాలయ్య, అస్కుల సాయిలు, దొబ్బల లచ్చయ్య, మంద్రు రాజు, యం. డి. రజియా బేగం,బిట్ల నిర్మల,ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్బంగా ఎన్నికైన, సభ్యులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి, కృషి చేస్తామని తెలిపారు.

# గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నిరసన...



(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్: తెలుగు జనశక్తి :డిసెంబర్ 22:
మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడంపై బి కె ఎం యు నిరసన 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిందని తెలంగాణ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు. మహాత్మా గాంధీ బాపూజీ మమ్మల్ని క్షమించు మీ పేరు ను తొలగిస్తున్నారని, ఈ కొత్త బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. గ్రామీణ కూలీలకు కొద్దిమేరకైన అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని విమర్శించారు.ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్య లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుందింపు ఎందుకన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కలిపించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చునున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారని ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు చేశారన్నారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పేరు వింటుంటే మోడీ కు నిద్ర పట్టడం లేదని అన్నారు. ఈ చట్టాని మొత్తం రద్దు చేసేందుకే ఈ కొత్త బిల్లు తెచ్చారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొదిల వెంకట్ , ప్రజా సంఘాల నాయకులు బత్తిని శ్రీనివాస గౌడ్, బండి శ్రీనివాస్ ,హాతిరాం నాయక్ ,అంబటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

# బోర్పట్ల గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.. సర్పంచి మామిడి గారి గంగా రెడ్డి



హత్నూర (నర్సాపూర్) తెలుగు జనశక్తిడిసెంబర్22:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామ పంచాయతీ పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం కనుల పండుగ లా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి మామిడి గారి గంగా రెడ్డి,ఉప సర్పంచి పొట్లచెరువు కిష్టయ్య,వివిధ వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచి గంగా రెడ్డి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.గ్రామంలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తా అన్నారు.ఎవరికైతే పెన్షన్లు రావో వారిని గుర్తించి పెన్షన్లు ఇప్పించే విధంగా చూస్తా అన్నారు.గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా అన్నారు.అదేవిధంగా గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ (తెలుగు జనశక్తి) డిసెంబర్ 22
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ ,అర్బన్ మండలం పరిధిలోని వట్టెముల,చిర్లవంచ,అనుపురం,మారుపాక,లింగంపల్లి గ్రామాల్లో కొలువు తీరిన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు..



# సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (తెలుగు జనశక్తి)డిసెంబర్ 22.
సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ సంద్ర లతశంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, వార్డు సభ్యులను ఆయన శాలువలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బకరం రవి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధారి సర్పంచ్ రేణుక సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తెలుగు జనశక్తి డిసెంబర్ 22
గాంధారి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అంగ రంగ వైభవంగా కన్నుల పండుగ వాతావరణంలా కొనసాగింది అధికారులు సర్పంచిగా మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ ఉప సర్పంచ్ గా భాస్కర్ గౌడ్ 13 మంది వార్డు సభ్యులను అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు సర్పంచ్ గారు మాట్లాడుతూ గాంధారి గ్రామ ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటా అని తెలిపారు రెండవసారి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అదే భారీ నమ్మకం విశ్వాసంతో నీతి నిజాయితీతో నిరంతరం ప్రజలకు సేవ చేస్తాను అన్నారు నేను మా పాలకవర్గం అందరం కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎవరికీ భయపడకుండా ఇతర ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే గారి సహకారంతో ఇతర అధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలు ప్రజల సమస్యలు గ్రామానికి రావలసిన నిధుల కొరకు నిరంతరం పోరాటం చేస్తామని గాంధారి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గాంధారి సర్పంచ్ రేణుక సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తెలుగు జనశక్తి డిసెంబర్ 22
గాంధారి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అంగ రంగ వైభవంగా కన్నుల పండుగ వాతావరణంలా కొనసాగింది అధికారులు సర్పంచిగా మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ ఉప సర్పంచ్ గా భాస్కర్ గౌడ్ 13 మంది వార్డు సభ్యులను అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు సర్పంచ్ గారు మాట్లాడుతూ గాంధారి గ్రామ ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటా అని తెలిపారు రెండవసారి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అదే భారీ నమ్మకం విశ్వాసంతో నీతి నిజాయితీతో నిరంతరం ప్రజలకు సేవ చేస్తాను అన్నారు నేను మా పాలకవర్గం అందరం కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎవరికీ భయపడకుండా ఇతర ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే గారి సహకారంతో ఇతర అధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలు ప్రజల సమస్యలు గ్రామానికి రావలసిన నిధుల కొరకు నిరంతరం పోరాటం చేస్తామని గాంధారి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి ● రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా? ● పాలమూరు-రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు.... ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి ● పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన ● కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు**




పెద్దపల్లి,డిసెంబర్ 23: కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.



# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

**ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే**
**నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య**

సూర్యాపేట,డిసెంబర్ 23: తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు

# బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి




హైదరాబాద్: రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెబుతున్నారని.. ఆ పార్టీకి కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలిఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ బలహీనప డిందని.. పార్టీ ప్రతిష్ఠ కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని చెప్పారు. గాంధీభవన్‌లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి జూపల్లి మీడియాతో మాట్లాడారు. "పాలమూరు ప్రాజెక్టు సమస్య గురించి కాదు.. పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ బయటకు వచ్చారు. ఆ ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పూర్తిచేస్తానని గతంలో ఆయన చెప్పారు. పదేళ్లు పాలించి.. రూ.8 లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన కాలువలు కూడా పూర్తిచేయలేదు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమన్నారు. నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండా ఆ పని చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తికావాలంటే మరో రూ.40-రూ.50వేల కోట్లు కావాలి. పర్యావరణ అనుమతులు తీసుకుంటే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుంది. సాగుకు కాదు.. తాగునీటి కోసమని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పనులు మొదలుపెట్టవచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇరు రాష్ట్రాలకు కలిపి 811 టీఎంసీలు అని విభజన చట్టంలో ఉంది. నదీ పరివాహక ప్రాంతం ఉన్నంత మేరకు నీటి కేటాయింపులు జరగాలి. రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలు.. 512 టీఎంసీలు ఏపీ వాడుకోవాలని పదేళ్లు వదిలేశారు" అని జూపల్లి విమర్శించారు.

## ఆ రెండు పార్టీలు కలిసి పనిచేశాయి

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, భాజపా కలిసి పనిచేశాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా వారికి రాలేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు రెఫరెండం అని ఇటీవల కేటీఆర్ చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపణలు తప్పు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

హైదరాబాద్,డిసెంబర్ 23: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి

మంచిర్యాల/ఖమ్మం,డిసెంబర్ 23: రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మంచిర్యాల, ఖమ్మంలలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయిడుపేట బైపాస్ రోడ్డు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పాముల కేశవులు అనే ద్విచక్ర వాహనదారుడిని ఖమ్మం నుంచి నాయుడు పేట వైపుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీ కొట్టింది. దింతో తీవ్ర గాయాలపాలైన కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

## ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

భువనేశ్వర్: ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్య ర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగిం చడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యు యేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్య ర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బంది అభ్యర్థులను పర్యవేక్షించారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.





# అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

## 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి



**తిరుమల,డిసెంబర్ 23:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయిం చింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్చుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

# భగ్గుమన్న బంగారం వెండి ధరలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** వెండి, బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. వెండి ధరల గురించి చెప్పనక్కరలేదు.. తారాస్థాయిలో రేటు పలుకుతోంది. సోమవారం కిలో వెండి ధర ఏకంగా రూ.5 వేలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డు రూ.2,31,000 కు చేరింది. వెండి దూకుడు చూస్తుంటే వచ్చే ఏడాది జనవరిలోనే రూ.2,50,000 వేలు పలికినా ఆశ్చర్యపడనక్కరలేదు అంటున్నారు నిపుణులు. సోమవారం దేశంలో బంగారం ధరలు భగ్గుమన్నాయి. యూఎస్ ఫెడ్ ప్రామాణిక వడ్డీ రేటులో కొత తప్పదన్న అంచనాలు బలపడటంతో పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,35,280కు చేరుకుంది. కేవలం గంటల వ్యవధిలోనే రూ.1100 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.1000 మేర పెరిగి రూ.1,24,000కు చేరుకుంది. కొన్ని రోజులుగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న వెండి ధర నేడు కూడా అదే ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఏకంగా రూ.5 వేల మేర పెరిగి రూ.2,19,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా కూడా పసిడి, వెండి ధరలు చుక్కలను అంటాయి. 24 క్యారెట్‌ల ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 4,383 డాలర్లను తాకింది. అక్టోబర్‌లో నమోదైన జీవితకాల గరిష్ఠం కంటే 1.5 శాతం మేర పెరిగింది. ఔన్స్ వెండి ధర కూడా 3.4 శాతం మేర పెరిగి 70 డాలర్లకు చేరువైంది. వెనెజువెలా చమురుపై అమెరికా ఆంక్షలతో పాటు డాలర్ బలహీనపడటం, ఫెడ్ రేట్‌లో కోతపై పెరిగిన అంచనాలతో బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో వెండిపై పెరిగిన పెట్టుబడులు, ఎలక్ట్రానిక్స్ లో పెరిగిన వినియోగం, తరిగిన వెండి ఉత్పత్తుల నేపథ్యంలో వెండి ధరల రేటు వేగంగా పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే డిసెంబర్ 13వ తేదీన వెండి కిలో ధర రూ.2,10,000 ఉండటం గమనార్హం. పసిడి కూడా ఏమాత్రం తగ్గకుండా పరుగు లంకించుకుంది. సోమవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే ? 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,35, 280కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1000 పెరిగి రూ.1,24,000లకు చేరింది. పసిడి ధరలు కూడా మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

# రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

**జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం**
**పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**

**గుంటూరు,డిసెంబర్ 23:** జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ? అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# జెన్ జి వ్లాగర్ స్వాతి రోజుకు పవన్ అభినందనలు



**అమరావతి,డిసెంబర్ 23:** దేశవ్యాప్తంగా బైక్‌పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్ జి వ్లాగర్ స్వాతి రోజాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ని స్వాతి రోజా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించినప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం పవన్ కల్యాణ్‌ని కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కల్యాణ్ పంచుకున్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల,డిసెంబర్ 23:** ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ డా. వి. నారాయణన్ సోమవారం తిరుమల శ్రీవెంక టేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది. నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.

# ఉగాదికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన




**అమరావతి,డిసెంబర్ 23:** వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది. కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఏ రకమైన ఆలోచన చేయాలి? వాళ్ల ఇబ్బందులను తొలగించాలన్న దానిపై ఇందులో మాట్లాడతాం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ వర్గాలేవీ పాల్గొనడం లేదు. నటీనటుల పారితోషికం కాకుండా సినిమా బడ్జెట్ ఎక్కువగా ఉంటే ఆ సినిమాకు సహకారం ఇవ్వాలని ఒక వాదన నడుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికంతో కలిపితే సినిమా బడ్జెట్ అవుతుందన్న మరో వాదన కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యే మార్గంగా ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. ఏపీలో ఎక్కువగా షూటింగ్ సినిమాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం అని మంత్రి వివరించారు.

# ఉపాధిహామీ పథకంలో మార్పు సరికాదు

**వెంటనే కేంద్రానికి ఎపి లేఖ రాయాలి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్**

**విజయవాడ,డిసెంబర్ 23:** ఉపాధిహామీ చట్టం స్థానంలో జీరాంజీ పథకం తీసుకురావడం సరికాదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, కొత్త పథకం వల్ల వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు. రాయలసీమలోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ గతంలో ఆకలిచావులు ఉండేవని, ఉపాధిహామీ వల్ల తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 50 రోజులు దొరుకుతున్న పనికి గ్యారంటీ లేకుండా పోతుందని పేర్కొన్నారు. నూతన నిబంధనల వల్ల రాష్ట్రంపై రూ.3000 కోట్ల భారం పడుతుందని వివరించారు.

అయినా టిడిపి, వైసిపి నాయకులు నోరెత్తడం లేదని విమర్శించారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతోపాటు, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు సోమవారం ఆందోళనకు దిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చేపట్టిన చట్ట సవరణను వ్యతరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి.

# బిర్యానీ తిన్న మత్స్యకారులకు ఫుడ్ పాయిజనింగ్

**కాకినాడ,డిసెంబర్ 23:** కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో విషతుల్య ఆహారం కలకలం రేపింది. తీర ప్రాంతానికి చెందిన కొందరు మృత్సకారులు అస్వస్థతకు గురవ్వడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఉప్పాడ తీర ప్రాంతానికి చెందిన 8 మంది మత్స్యకారుల సమూహం ఇటీవల చేపల లోడింగ్ కోసం బైరవపాలెం వెళ్లారు. తిరిగి వచ్చే సమయంలో ఆకలేసి తాళ్లరేవు సమీపంలో గల ఓ హోటల్లో బిర్యానీ ఆరగించారు. ఫుడ్ పాయిజన్ కావడంతో.. అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు అయ్యాయి.

దీంతో వారిని యు.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికులు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే.. అక్కడి వైద్యులు వీరిని పరీక్షించిన తర్వాత ప్రమాదమేమీ లేదని నిర్ధారించారు. దీంతో బాధితులు సహా వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం.. వారు పిఠాపురంలో చికిత్స పొందుతున్నారు.

# ఎంజి నరేగాకు తూట్లు పొడవడం దారుణం





**విజయవాడ,డిసెంబర్ 23:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి -జి రాం జి 2025 (వికసిత్ భారత్-గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేప్పట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాల పై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ? ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్న ట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్ముని అవమానిస్తున్న బిజెపినీ నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు. జి రామ్ జి బిల్లు రద్దు చేసే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ . మోడీ, అమిత్ షాలు ప్రజల్లో మహాత్మా గాంధీ పేరు వినపడకూడదనే కుట్ర చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. కరువు ప్రాంతాలలో ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ తప్పుబట్టారు. కొత్త చట్టం రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమినేతలు తమ స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారంటూ ధ్వజమెత్తారు. నేరేగా స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు గ్రామీణ ప్రాంత రైతు కూలీల పక్షాన నిలబడి చిత్తశుద్ధితో పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరామ్, ఎస్ యు సి ఐ నాయకులు సుధీర్, న్యూ డెమోక్రసీ నేత రామకృష్ణ, లిబరేషన్ నాయకులు ఈశ్వర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు బోయి సత్య బాబు, పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ రావిపూడి అదుర్స్



సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వరుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్ట్రాటజీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా' అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷-లాన్‌లో ఉన్నారు.

# మరోమారు విడుదలైన పడియప్ప




తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ కెరీర్‌లోనే ఎవర్ గ్రీన్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన చిత్రం 'పడయప్ప' తెలుగులో 'నరసింహ'మరోసారి ప్రేక్షకులను అలరిస్తోంది. రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈ చిత్రాన్ని ఈ నెల 12న థియేటర్లలో రీ రిలీజ్ చేశారు. 1999లో విడుదలైన ఈ సినిమా అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించింది.రజనీకాంత్ సరసన సౌందర్య, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ముఖ్యంగా నీలాంబరి పాత్ర సినీ చరిత్రలో నిలిచిపోయింది. ఆ పాత్రకు ప్రాణం పోసిన రమ్యకృష్ణ నటన ఇప్పటికీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. రీ రిలీజ్ సందర్భంగా తాజాగా రమ్యకృష్ణ స్వయంగా థియేటర్లో 'పడయప్ప'ను వీక్షించారు. దీనికి సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ 'ఫస్ట్ టైమ్ 'పడయప్ప' మూవీని థియేటర్లో చూశాను' అని పేర్కొన్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రజనీకాంత్ ? రమ్యకృష్ణ మధ్య వచ్చే సీన్స్ ఇప్పటికీ అభిమానులకు ప్రత్యేకం. ముఖ్యంగా నీలాంబరి అజ్ఞాతవాసం ముగించుకుని, చాలా ఏళ్ల తర్వాత 'నరసింహ'ను ఎదుర్కొనే సీన్ సినీ చరిత్రలోనే ఐకానిక్‌గా నిలిచింది. డైలాగ్స్, బీజీఎం, ఇద్దరి నటన థియేటర్లో మరోసారి గూస్‌బంప్స్ తెప్పించాయి. ఆ సీన్ వచ్చిన సమయంలో థియేటర్లో ఫ్యాన్స్‌తో కలిసి రమ్యకృష్ణ కూడా ఆ క్షణాలను ఆస్వాదించారు. రీ రిలీజ్ అయినప్పటికీ 'పడయప్ప'కు వస్తున్న రెస్పాన్స్ చూస్తే ఈ సినిమా నిజంగా క్లాసిక్ అని మరోసారి నిరూపితమవుతోంది.

# సమంతకూ తప్పని అభిమానుల తాకిడి



అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.

# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల



కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది.ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

# నార్త్‌లో అఖండ-2 విడుదల



నటసింహం బాలకృష్ణ కెరీర్‌లో భారీ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'అఖండ' సినిమాతో నార్త్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులోనే కాదు, హిందీ డబ్బింగ్ వెర్షన్‌కి కూడా యూట్యూబ్, టీవీ ప్రసారాల ద్వారా మంచి ఆదరణ లభించింది.ఈ నేపథ్యంలో 'అఖండ 2: తాండవం' పై హిందీలో కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. సీక్వెల్ నార్త్ మార్కెట్‌లో క్లిక్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. కానీ రిలీజ్ తర్వాత పరిస్థితి భిన్నంగా మారింది. హిందీ వెర్షన్‌కు థియేటర్లలో స్పందన నెమ్మదిగా ఉండటంతో వసూళ్లు నిరాశపరిచినట్లు సమాచారం. ఇప్పటివరకు కలెక్షన్లు కోటి రూపాయల మార్క్‌ను కూడా దాటలేదనే ప్రచారం జరుగుతోంది. దీంతో చిరంజీవి హిందీ సినిమాల కంటే బాలకృష్ణ సినిమా మరింత తక్కువ వసూళ్లు సాధించిందన్న చర్చ మొదలైంది. బాలీవుడ్ మార్కెట్‌లో 'అఖండ 2' విషయంలో అంచనాలు ఒకలా, ఫలితాలు మరోలా వచ్చాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజులలో అయిన వీరు అనుకున్నది సాధిస్తారా అన్నది చూడాలి.

# దేశభక్తి ఒక్కటే కాదు.. కథాబలం కూడా ముఖ్యం

'దేశభక్తి.. సినిమా విజయాలకు ఇది ఒక ఫార్ములా కాదు. అలా చెబితే అవమానించడమే అవుతుంది. దేశభక్తి నిర్వచించలేని ఓ అనుభూతి. దాన్ని మన సినిమాలు, సాహిత్యం, క్రీడలతో నిరంతరం చాటుకుంటూనే ఉండాలి. దేశంపై మనకున్న గౌరవం, ప్రేమకు నిదర్శనమే ఇలాంటి చిత్రాలు. మన దేశం గొప్పతనాన్ని ప్రపంచం ముందు చాటిచెప్పడానికి ఇదో మార్గం. 'ఛావా' లాంటి గొప్ప చిత్రంలో నటించినందుకు నాకెంతో గర్వంగా, ఆనందంగా ఉంది' అని విక్కీ కౌశల్ అన్నారు. శంభాజీ మహారాజ్ వీరగాథగా విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'ఛావా' లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ హిస్టారికల్ ఫిల్మ్ ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఇక తాజాగా వచ్చిన 'ధురంధర్' శత్రుదేశమైన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థల్ని మూలాలతో సహా పెకిలించి.. అంతమొందిం చేందుకు భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చేపట్టిన రహస్య ఆపరేషన్ నేపథ్యంలో రూపొందింది. దేశభక్తి అంశాలతో ముడిపడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ 17 రోజుల్లో రూ.845 కోట్లు వసూలు చేసినట్లు చిత్రబృందం తెలిపింది.

# ఆస్ట్రేలియాలో అంత ఈజీ కాదు.. -రోహిత్

**ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ పేలవ ప్రదర్శన చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఇంగ్లాండ్ ఓటమిపాలై సిరీస్‌ను చేజార్చుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లిష్ జట్టు వరుసగా నాలుగోసారి సిరీస్‌ను కోల్పోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ టీమ్‌పై భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు.**



గురుగ్రామ్‌లో జరిగిన మాస్టర్స్ యూనియన్ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన 'హిట్‌మ్యాన్' విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన క్రికెట్ కెరీర్‌లో మరపురాని విజయాలను గుర్తుచేసుకున్నాడు. 2021లో గబ్బా టెస్టులో భారత్ చారిత్రాత్మక విజయాన్ని ప్రస్తావిస్తూ.. 'ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలవడం అంత ఈజీ కాదు.. కావాలంటే ఇంగ్లాండ్ ఆటగాళ్లను అడగండి చెబుతారు' అంటూ రోహిత్ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. 'ఆస్ట్రేలియాలో 2021లో గబ్బాలో జరిగిన మ్యాచ్‌లో మేం (భారత్) గెలిచాం. రిషభ్ పంత్ అద్భుతంగా ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. మేం గెలుస్తామని ఎవరూ నమ్మలేదు. అలాంటి స్థితి నుంచి టీమ్‌ఇండియా పుంజుకుని గెలిచింది. ఆ మ్యాచ్‌లో మా ఫస్ట్ ఛాయిస్ ఆటగాళ్లందరూ గాయాలు, వివిధ కారణాల వల్ల అందుబాటులో లేరు. ఆ సమయంలో ఆస్ట్రేలియా కెప్టెన్ టిమ్ పైన్ కొన్ని కామెంట్స్ చేయడం నాకు ఇంకా గుర్తుంది. ఆ కామెంట్స్‌లో ఒకటి మమ్మల్ని ఆలోచనలో పడేసింది. మ్యాచ్ ప్రారంభమైనప్పుడు తుది జట్టులో ముగ్గురు అరంగేట్ర ఆటగాళ్లున్నారు. గబ్బా ఆస్ట్రేలియాకు కంచుకోట. అప్పటివరకు వారికి అక్కడ ఓటమి అనేదే తెలీదు. కానీ, గెలుపుపై ఆశలు లేని స్థితి నుంచి మేం గొప్పగా పుంజుకుని ఆ మ్యాచ్ గెలిపించాం. అయితే, టెస్ట్ క్రికెట్ ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఇందులో ఆడటం అంత సులభం కాదు. ఆస్ట్రేలియాలో ఆడటం కఠినమైన సవాలు. కావాలంటే మీరు ఇంగ్లాండ్ ఆటగాళ్లను అడగండి. గబ్బాలో విజయం సాధించి ఆ తర్వాత ఆస్ట్రేలియాలో సిరీస్ గెలవడం మాకు గ్రేట్ అచీవ్‌మెంట్' అని రోహిత్ పేర్కొన్నాడు.

## విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న

# గిల్,అభిషేక్,అర్ష్‌దీప్



విజయ్ హజారే ట్రోఫీ డిసెంబరు 24 నుంచి మొదలుకానుంది. ఈ టోర్నీ కోసం పంజాబ్ 18 మందితో జట్టును ప్రకటించింది. టీమ్‌ఇండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మలకు ఇందులో అవకాశం కల్పించారు. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. అయితే, కెప్టెన్ ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. పంజాబ్ తమ ఏడు లీగ్ దశ మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడనుంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబయితో తలపడనుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తాయి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌లో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీకి వారు ఎన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారో చూడాలి.

**విజయ్ హజారే ట్రోఫీకి పంజాబ్ జట్టు:**

**శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్‌కీపర్), హర్నూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారాన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.**

# టీ20 క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన

టీమిండియా మహిళల జట్టు అదరగొట్టింది. వన్డే ప్రపంచ కప్ విజయం సాధించిన నెల రోజుల విరామం తరువాత.. గ్రౌండ్‌లోకి అడుగుపెట్టిన భారత మహిళా క్రికెటర్లు మరోసారి అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఈ క్రమంలో టీమిండియా క్రికెట్ క్వీన్, లేడీ కోహ్లీ స్మృతి మంధాన సరికొత్త చరిత్ర సృష్టించింది. శ్రీలంకతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా విశాఖపట్టణం వేదికగా ఆదివారం తొలి టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు బౌలింగ్, బ్యాటింగ్‌లోనూ అదరగొట్టారు. ఫలితంగా స్వల్ప లక్ష్యాన్ని మరో 32 బంతులు మిగిలి ఉండగానే ఛేధించి 8 వికెట్ల తేడాతో విజయం సాధించారు. తద్వారా సిరీస్‌లో బోణీ కొట్టారు.విశాఖ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసింది. నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్య ఛేదనలో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన షఫాలీ వర్మ (9) మరుసటి ఓవర్‌లో ఔట్ అయింది. ఆ తరువాత స్మృతి మంధాన, జెమీమా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ఈ క్రమంలో స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. స్మృతి మంధాన మహిళల టీ20 క్రికెట్లో 4వేల పరుగులు పూర్తి చేసిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. అదే సమయంలో మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్లో రెండో బ్యాటర్‌గా నిలిచింది. స్మృతి కంటే ముందు న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ ఈ ఘనత సాధించింది. సుజీ బేట్స్ ఇప్పటి వరకు 177 మ్యాచ్‌లలో 4,716 పరుగులు చేసింది. ప్రస్తుతం స్మృతి మంధాన 154 మ్యాచ్‌లలో 4007 పరుగులు చేసింది. ఇక మూడవ స్థానంలో హర్మన్‌ప్రీత్ కౌర్ ఉంది. ఆమె 183 మ్యాచ్‌లలో 3,669 పరుగులు చేసింది.

# ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా కేఎల్ రాహుల్!



ఐపీఎల్ అంటేనే సంచలనాలకు మారుపేరు. ముఖ్యంగా ఆటగాళ్ల బదిలీలు, కెప్టెన్ల మార్పులు నెటిజన్లలో ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కూడా రాబోయే 2026 సీజన్ కోసం ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతేడాది కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, సీనియర్ ప్లేయర్ కేఎల్ రాహుల్‌ను కొత్త సారథిగా నియమించేందుకు యాజమాన్యం మొగ్గు చూపుతోంది. గత 2025 సీజన్‌లో రిషబ్ పంత్ స్థానంలో అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ పగ్గాలు దక్కాయి. అయితే, ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో జట్టు ఫలితాలు రాలేదు. దీంతో పాటు, కేఎల్ రాహుల్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటంతో, ఆయన నాయకత్వంలో జట్టును మరింత బలోపేతం చేయాలని ఢిల్లీ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గతంలో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉండటం అతనికి కలిసొచ్చే అంశం.కేఎల్ రాహుల్‌ను మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. వాస్తవానికి 2025 సీజన్ లోనే అతనికి కెప్టెన్సీ దక్కుతుందని భావించినప్పటికీ, అప్పట్లో వ్యక్తిగత కారణాల వల్ల లేదా యాజమాన్యం వ్యూహం వల్ల అక్షర్‌ను ఎంపిక చేశారు. అయితే, తాజా రిపోర్ట్స్ ప్రకారం, రాహుల్ కూడా కెప్టెన్సీ చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

Printed published and owned by Lande Bhasker printed at Karuna Sree Publications H.no. 3-135/24 Chityal village tadwai mandal district kamareddy Telangana from H.no. 3-135/24 Chityal village Tadwai mandal district Kamareddy Telangana Editor Lande Bhasker RNI no : TELTEL/2024/89275 phone no :9542559271 Email ID:bhaskerlande20@gmail.com

# మల్కాపూర్ గ్రామ సర్పంచ్‌గా కొండ యోగితా మధు ప్రమాణ స్వీకారం



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి తెలుగు జనశక్తి డిసెంబర్ 22
ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీర్ఎస్ పార్టీ బలపరిచిన కొండ యోగిత మధు సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు అతి చిన్న వయసులో(21) సర్పంచ్ గా గెలిచి రికార్డు , సృష్టించారు ఉప సర్పంచ్ గా శేరిపల్లి మీనా మిగతా వార్డ్ సభ్యులు ప్రమాణం స్వీకారం, చేశారు అనంతరం కొండా యోగిత మధు, మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు

# కళ్యాణి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా సర్పంచి చూడ నవ్య



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి )డిసెంబర్ 22:
ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి గా చూడ నవ్య , ఉప సర్పంచిగా దేవ సాయం,ఆయా వార్డులకు సంబంధించిన నరేష్ గౌడ్,బాలకిషన్,రంగవ్వ, ప్రవీణ్, లింగవ్వ, సవిత, సుభాష్ చందర్,సరళ, యాదగిరి,,వార్డు సభ్యులగా సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ చూడ నవ్య మాట్లాడుతూ నాయకురాలుగా కాకుండా సేవకురాలు గా గ్రామానికి సేవా చేస్తా అన్నారు.తన మీద నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది కావున నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే పార్టీలు తర్వాత అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి చూడ నవ్య అన్నారు.కావున గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

# పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు





నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (తెలుగు జనశక్తి)డిసెంబర్ 22.
సిరికొండ మండల కేంద్రంలో గల పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, సిరికొండలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ పుసల రాములు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సతీష్ గౌడ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన, ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్రం విద్యార్థులలో తార్కిక ఆలోచన శక్తిని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గణితం దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి రాజేష్ రెడ్డి మార్గనిర్దేశనలో గణిత ఉపాధ్యయుల సహకారంతో పాఠశలలో గణిత ప్రదర్శన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయగ విద్యార్థులు రూపొందించిన వివిధ గణిత నమూనలు, ప్రాజెక్టులు అందరి ప్రశంసలను పొందాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడం ద్వార విశ్లేషణాత్మక ఆలోచన శక్తి, సృజనాత్మకత అభివృద్ధి చెందుతా యని తెలిపారు. గణితన్ని భయంగ కాకుండ ఆనందంగ నేర్చుకునే వాతావరణాన్ని పాఠశాలలో కల్పిస్తున్నామని పేర్కొన్నారు.గణిత దినోత్సవానికి మరో ప్రత్యేక ఆకర్షణగ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మహానుభావ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రాన్ని రంగురంగుల రంగోలీతో అద్భుతంగా రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను ప్రోత్సహించరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొని గణిత దినోత్సవ వేడుకలను విజయవంతంగ నిర్వహించారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా..



నర్సాపూర్(తెలుగు జనశక్తి) డిసెంబర్22:
మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం పండగలా జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి పల్లి గ్రామ సర్పంచిగా పద్మావతి అశోక్ గౌడ్,ఉప సర్పంచిగా నక్క ఇందిరను, ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచి పద్మావతి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటినుండి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గ్రామంలో పెన్షన్ రానివారిని గుర్తించి వారికి పెన్షన్లు ఇప్పించే విధంగా చూస్తా అన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం..

మంచిర్యాల జిల్లా ఖానాపూర్ ఆర్సి తెలుగు జనశక్తి డిసెంబర్ 22:
జన్నారం : మండలం లోని పోనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ. భూమేష్ విజయోత్సవ ర్యాలీలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గం లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపోందారన్నారు. పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీలో ఎవరెన్ని కుట్రలు పన్నిన అత్యధిక మెజారిటీ తో గెలిచిన జక్కు సుష్మ భూమేష్ గారికి శుభాకాంక్షలు తెలిపి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు భాధ్యతాయుతం గా పనిచేసి గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తా..

## దౌల్తాబాద్ ఉప సర్పంచి పటేల్ శేఖర్ గౌడ్



హత్నూర (నర్సాపూర్) తెలుగు జనశక్తి) డిసెంబర్22:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ ఉప సర్పంచి గా పటేల్ శేఖర్ గౌడ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం శేఖర్ గౌడ్ మాట్లాడుతూ దౌల్తాబాద్ గ్రామాభివృద్ధికోసం సర్పంచి వావిలాల సంగీత నర్సింలు తో కలిసి కృషి చేస్తా అన్నారు.పార్టీలకతీతంగా అందరితో కలిసి గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.అదేవిధంగా స్తానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

# నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా..

## మాల్తుమ్మెద సర్పంచి పుప్పాల సాయిలు



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి )డిసెంబర్ 22:
నాగిరెడ్డిపేట మండలం మాల్ తుమ్మెద గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి గా పుప్పాల సాయిలను, ఉప సర్పంచిగా గుల్లకుంట శివకుమార్ గౌడ్ ,ఆయా వార్డులకు సంబంధించిన తలారి శోభ, బైండ్ల శ్రీనివాస్, కిష్టం గారి అనుష, కుడికాల రాజు, కర్రే సంతోష్ కుమార్, జోగు లక్ష్మి, పుప్పాల శివరాములు, బోయిని పవిత్ర, చాకలి సిద్ధిరాములు,వార్డు సభ్యులకు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ పుప్పాల సాయిలు మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా సేవకుడిలా గ్రామానికి సేవా చేస్తా అన్నారు.తన మీద నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే పార్టీలు తర్వాత అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి పుప్పాల సాయిలు అన్నారు.కావున గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

# తిప్పారం గ్రామ సర్పంచ్ సోలంకి ప్రమోద మాధవరావు ప్రమాణ స్వీకారోత్సవం



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తెలుగు జనశక్తి డిసెంబర్ 22
గాంధారి మండలంలోని తిప్పారం గ్రామపంచాయతీ సర్పంచిగా సోలంకి ప్రమోద్ మదన్ రావు ఉపసర్పంచిగా బాబా శ్రావణ్ ఏడుగురు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో పండగ వాతావరణంలా నెలకొంది.

# ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చిన టీజీవో, పిఆర్‌టియుటిఎస్ ఉద్యోగ సంఘ నేతలు...



తెలుగు జనశక్తి డిసెంబర్ 22 నందిగామ
విస్తరించిన జీహెచ్ఎంసీ పరిధికి చుట్టుపక్కల 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, 24% ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) మంజూరు చేయాలని (జీఓ ఎంఎస్ నెం. 53 ఆర్థిక (హెచ్ఆర్ఎం. %×ఎ%) శాఖ, తేదీ: 11.06.2021) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మరియు ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు) టిఎస్, రంగారెడ్డి జిల్లా తరపున శ్రీ చంద్రారెడ్డి , అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) మరియు శ్రీమతి సంగీత , డిఆర్ఓ గారి ద్వారా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే రామారావు,పి ఆర్ టి యు టి ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు సామల మహేందర్ రెడ్డి, కొనగారి కృష్ణారెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల ప్రెసిడెంట్ శ్రీ సుధాకర్, పెద్దమారు రాఘవేంద ర్, శ్రీమతి శాంతి శ్రీ, శ్రీమతి సైదమ్మ, శ్రీ రాకేష్, శ్రీ నాగేశ్వరావు, శ్రీ మసూద్ అలీ, శ్రీ జగన్మోహన్ గుప్తా ఎనిమిది మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా..

## ఆవంచ సర్పంచి స్రవంతి కరుణాకర్



నర్సాపూర్(తెలుగు జనశక్తి) డిసెంబర్22:
మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం పండగలా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి గ్రామ సర్పంచిగా రాజి పేట స్రవంతి కరుణాకర్,ఉప సర్పంచి గా చిగురు కిష్టయ్య,8వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం స్రవంతి కరుణాకర్ మాట్లాడుతూ రెండవ సారి మా కుటుంబ సభ్యుల ను ఆవంచ గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశా నన్నారు.మరొక సారి సర్పంచిగా గెలిపించడం వల్ల ఇంకా నాపై బాధ్యత పెరిగిందన్నారు.ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేస్తా అన్నారు.

# కొలువుతీరిన నేరల్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తెలుగు జనశక్తి డిసెంబర్ 22
గాంధారి మండల కేంద్రంలోని నేరల్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సోమ వారం ప్రమాణ స్వీకారం చేశారు గ్రామ సర్పంచ్ గా దేవి సింగ్ రాథోడ్ ఉప సర్పంచ్ అల్లా చిన్న సాయిలు వార్డు మెంబర్లను అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామపెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.